క్లుప్తంగా

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపాలిటీలోని 5వ వార్డులో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొరిగాడి వెంకటేష్, కౌన్సిలర్ బేతిరాములు, శంకర్, శివ, బాలకుమార్ పాల్గొన్నారు.

శ్రావణమాస పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రావణ తొలి శుక్రవారాన్ని పురస్కరించుకొని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు గున్నా రాజేందర్‌రెడ్డిలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి, ప్రతినిధులు కెవీబీ.కృష్ణారావు, వెన్‌రెడ్డి సంధ్య, డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్య, పోలోజు శ్రీలత, ముటుకుల్లోజు నీరజ, ధర్మకర్తలు బొబ్బిళ్ల మురళి, పోలోజు శ్రీనివాస్‌చారి, గుర్రం వెంకటేశం, కాంశెట్టి చంద్రశేఖర్, నర్సింహ పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

రాజాపేట : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహాన్ని శుక్రవారం బీజేపీ నాయకులు శుభ్రం చేసి పూలమాలలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, చల్మలపల్లి లక్ష్మణ్, గవ్వల సిద్దేశ్వర్, బెడిదె కృష్ణ, శ్రీను నాయక్, శంకర్, బూర్గు శేఖర్‌రెడ్డి, మార్క శివ, కోయ మధు, వేణు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

రామన్నపేట : ఈనెల 10,11 తేదీలలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి మీర్‌ఖాజాఅలీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ జానీఖాన్, ఎస్డీ ఖాదర్, ఎండీ నజీర్, వాజిద్‌అలీ, ఎంఎ హలీం, మహ్మద్‌అలీ, హస్సేన్, ముబీన్, నయీమ్, సాజిద్, ఖలీల్, బషీర్ పాల్గొన్నారు.

ఆచార్య చరక జయంతి

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యకేంద్రంలో శుక్రవారం ఆచార్య చరక జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య చరక చిత్ర పటానికి ఆయుష్ వైద్యాధికారి క్రాంతి కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మురళీధర్, డాక్టర్లు రచన, శ్రావణి, తేజ, భరత్ పార్మసిస్ట్ శంకర్, సూపర్‌వైజర్ సుమతి, సలీమ్,శివరాణి పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మానుపాటి కృష్ణ, ప్రధానకార్యదర్శి బిజిలి కుమార్, కుతాడి నర్సింహ, బసవరాజు, సాయిలు, నర్సింహ, దేవరాయ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలి

భువనగిరి : ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం పనిచేయాలని రెడ్‌క్రాస్ సొసైటీ పట్టణ చైర్మన్ వెల్లంకి పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రెడ్‌క్రాస్ సొసైటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సమావేశంలో వైస్ చైర్మన్‌మల్లేష్, కోశాధికారి శ్రీ నివాస్,తాళ్లపల్లి చంద్రశేఖర్, నర్సింగ్‌రావు, చెన్నలక్ష్మణ్, చంద్రశేఖర్, సజావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

వలిగొండ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గర్భిణులకు, బాలింతలకు రక్తహీనత పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పారిజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళావతి, ఇందిరా, భాగ్యలక్ష్మి, వసంత, సుష్మ, గిరిజ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని మినీ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్‌బేగం, అంగన్‌వాడీ టీచర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శుక్రవారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

• ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట : నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో శుక్రవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంపీఓ సలీం, మాజీ సర్పంచ్ చీర శ్రీశైలం, ఏపీఓ నారాయణ, శంకర్, వెంకట్‌రెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

గుండాల : నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ దేవిక, ఏఓ లావణ్య, మాజీ ప్రజా ప్రతినిధులు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, దశరథ గుప్తా, దార సైదులు, రాజరత్నం, హరితాదేవి పాల్గొన్నారు.

రామన్నపేట : నాటిన మొక్కలను సంరక్షించాలని తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్ నాయక్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పి.వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఖదీర్ పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : సైదాపురంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య


భువనగిరిటౌన్ : మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు

సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

భువనగిరిటౌన్ : సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కౌన్సిలర్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ అన్నారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీలోని రవీంద్ర భారత్ నగర్, మాటూరి బస్తి లోని ప్రభుత్వ స్థలాల్లో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలికేట్ నెంబర్ తంగళ్లపల్లి రవికుమార్ కుమార్, కృష్ణ హమీద్ బాలరాజు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో శుక్రవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీలో చేపట్టిన స్వచ్ఛదనం -పచ్చదనం శుక్రవారం ముగిసింది. వన మహోత్సవంలో భాగంగా వివిధ ఏరియాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కుమారస్వామి, వనం స్వామి, దబ్బెటి విజయ, పోలినేని ఆనందమ్మ, షాహీన్‌సుల్తానా పాల్గొన్నారు. మండలంలోని సదర్శాపురం, పాటిమట్ల గ్రామాల్లో శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ రఫూఫ్‌అలీ పాల్గొన్నారు.

వలిగొండ : నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని డీఎల్‌పీఓ ప్రతాప్ నాయక్ అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ కేదారీశ్వర్, ఏపీఓ పరుశురాం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మండలంలోని వెంకటాపురం, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయ ప్రాంగణంలో ఎంపీడీఓ జితేందర్ రెడ్డి మొక్కలు నాటారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్ర పరిధిలోని నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలను నాటారు. 8వ వార్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. గోళాలు, డ్రమ్ములలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు గుండు మధు, సామల మల్లారెడ్డి, భోగ భానుమతి విష్ణు, దేవరాయ కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిర్వహణలో అలసత్వం వహించొద్దు


చిన్నారికి అన్నప్రాసన చేయిస్తున్న కలెక్టర్

బీబీనగర్ : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో అలసత్వం వహించవద్దని, వాటి పనితీరు ఇంకా మెరుగుపడాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే సూచించారు. బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. చిన్నారులకు అన్నప్రాసనం చేయించారు. లబ్ధిదారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేయాలని నిర్వాహకులను ఆదేశించారు. గుడ్లు, పాలు, ఇతర వస్తువులను పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, సీపీడీఓ శైలజ, సూపర్‌వైజర్ కరుణ, సుశీల పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని విజేత కళాశాల విద్యార్థులకు శుక్రవారం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, చింతపల్లి అరుణ్,అనిల్ రెడ్డి రమేష్, దిలీప్ పాల్గొన్నారు.

ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఆత్మకూరు(ఎం): ఆలేరు నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నాయీబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణ పనులన, వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం రాయిపల్లిలో గౌడ సంఘం భవనం నిర్మాణానికి, సారగండ్లగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు అయిన కార్యక్రమంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం. రాజారామ్, ఎంపీడీఓ రాములు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, గౌడ సంఘం అధ్యక్షుడు అయిలకిష్టయ్య, బొల్లెపల్లి శ్రీహరి, బండి నరేష్, శ్రీశైలం , హన్మంతు గౌడ్, ముద్దసాని సిద్దులు, మల్లేశం గౌడ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.


నాయీబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న విప్ బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం : గ్రామ దేవతల పండుగలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ప్రతీకలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ, నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ ఏర్వ హేమంత్ రెడ్డి, యంజాల కళ, మల్లేష్, జంగారెడ్డి, రాజు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ మాదగోని శేఖర్, ప్రమోద్‌కుమార్‌రెడ్డి, పెద్దగోని రమేష్, రాముయాదవ్, గౌస్‌ఖాన్, భార్గవ్, ధర్మేందర్, శ్రీకాంత్, రాఘవేంద్ర, మురళి, శ్రీనివాస్, వెంకటేష్, రాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని టేకులసోమారం గ్రామంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు టేకులసోమారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటి, ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బత్తిని వరుణ్, బుగ్గ ఉదయ్, అరుణ్, ముసిపోల్ల ప్రవీణ్, బత్తిని నాగేష్, లింగ స్వామి, వినోద్, వినీష్, నరేందర్, మనోజ్, విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శుక్రవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ నాయకులు జింకల కుమార్, గ్యార సందీప్, జయసూర్య, గంగదేవి మహేశ్, ఏజాస్ తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

మోటకొండూర్: మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, సంగు శేఖర్‌రెడ్డి, జంపాల నాగచందర్, బుగ్గ శ్రీనివాస్, జూకంటి మధు, రాజశేఖర్, అద్దమడుగు నాగరాజు, బాల్ద మధు, గవ్వల సిద్దులు, అశోక్, రేగు రమేష్ ఉన్నారు.


మోటకొండూర్ : యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న బుగ్గ మహేష్

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


ఆత్మకూరు (ఎం) : ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపనలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సురమాంబ సమేత శ్రీ కంఠమహేశ్వరస్వామి, రేణుకా ఎల్లమ్మ, వనం మైసమ్మ దేవాయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు సుర్వి సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్యగౌడ్, సామ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్, పాటి సుధాకర్‌రెడ్డి, నోముల మాధవరెడ్డి, మునుకుంట్ల రామచంద్రం, బొడిగె మల్లయ్య, సుర్వి శివ, సుర్వి రవీందర్, కుమారస్వామి, మల్లేశ్, కాసుల శ్రీనివాస్, కుమార్, గణేశ్, భిక్షపతి, బొడిగె శివ, రామశర్మ పాల్గొన్నారు.

ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన ..

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లిలో శ్రీశివాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పురోహితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల శివనామస్మరణల మధ్య ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత వేర్వేరుగా పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, దాత లింగాల గోపాల్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ సామ వరలక్ష్మిశ్రీనువాసరెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షుడు గుండ సోమయ్య, దేవినేని శంకర్‌రావు, సునిల్‌రెడ్డి, విజయ్, సూదగాని హరిశంకర్ గౌడ్, రాకేష్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, నాయకులు యాస కవిత, కోరె భిక్షపతి, దేవరపల్లి ప్రవీన్‌రెడ్డి, కాంబోజు భాను, సుంచు నాగరాజు, గడ్డం సతీష్, కొంగరి మైసయ్య పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలి


భువనగిరిటౌన్ : నిరసన ర్యాలీలో పాల్గొన్న నాయకులు

భువనగిరిటౌన్ : కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ , ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. కార్మిక ,ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ శుక్రవారం సీఐటీయూ, ఏఐటీయూసీ, రైతు సంఘాల ఆధ్వర్యంలో భువనగిరిలోని బాబు జగ్జీవన్‌రాం చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ , రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు గనబోయిన వెంకటేష్, సామల శోభన్ బాబు, సామల భాస్కర్, దాసరి లక్ష్మయ్య, సోములు, ప్రసాద్ , ఎండీ షరీఫ్, రాకేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం క్విట్ ఇండియా డే సందర్భంగా రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, జెల్లెల పెంటయ్య, గొరిగె సోములు, బొడ్డుపల్లి వెంకటేశం, గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, నరేందర్, అంజయ్య, ఉపేందర్, ఎండీ రషీద్, వెంకటేశ్వర్లు, లింగస్వామి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టుపెట్టే బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వేగేటు వద్ద శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగ నర్సింహులు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, అడివయ్య, సహదేవ్, రాజయ్య, సుదర్శన్, కొమరయ్య, ప్రవీణ్, ఆంజనేయులు, మురళి, సిద్దులు, కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

స్నేహితురాలికి చేయూత


ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మోత్కూరు : పూర్వ విద్యార్థులు తమతో పాటు చదివిన స్నేహితురాలికి చేయూతనందించి ఆదర్శంగా నిలిచారు. మోత్కూరు పట్టణానికి చెందిన మందుల నాగమణి కొంతకాలంగా అరుదైన వ్యాధితో బాధపడుతోంది. తమ స్నేహితురాలి పరిస్థితి తెలుసుకున్న మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సాయమందించడానికి ముందుకొచ్చారు. రూ.40 వేలు జమ చేసి శుక్రవారం ఆమెకు అందజేశారు. తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆమెకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గడ్డం సునీల్, జెల్ది గణేష్, చుక్క అశోక్, కూరెళ్ల విష్ణు, ఎడ్ల తిరుమలేష్, క్రాంతికుమార్‌రెడ్డి, కూరెళ్ల నాగరాజు, బందెల రవి, మెంట పరశురాములు, లోడె మధు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

చౌటుప్పల్ : ఆలయాల అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ తన తండ్రి బుచ్చయ్య, తన సతీమణి సుజాతల జ్ఞాపకార్థంగా పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులో నిర్మిస్తున్న ముత్యాలమ్మతల్లి దేవాలయ ఆర్చి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సందగళ్ల సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్, సందగళ్ల విజయ, పోలోజు శ్రీధర్‌బాబు, కొయ్యడ సైదులు, స్థానికులు చింతకింది అంజయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బత్తుల లక్ష్మయ్య, బోవయ్య, బడుగు లక్ష్మయ్య, ఊడుగు శ్రీనివాస్, పాశం సంజయ్‌బాబు, విప్లవ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్చి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

• భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి


చౌటుప్పల్ : సీతారామచంద్రస్వామి ఆలయంలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలు


ఆత్మకూరు(ఎం) : నాగులపుట్టకు పూజలు చేస్తున్న మహిళలు


గుండాల : పూజలు చేస్తున్న మహిళలు

సంక్షిప్త సమాచారం

వాహనాల తనిఖీ

బీబీనగర్: మండలంలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద గురువారం రాత్రి నల్లగొండ ఆర్‌వీఈఓ ఎస్‌కే గౌస్ ఆధ్వర్యంలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రులు వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు, వేబిల్లు లేకుండా లోడ్‌తో వెళ్తున్న వాహనాలకు 2లక్షల 63వేల 800 రూపాయల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.

చెత్తాచెదారం తొలగింపు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ ఎస్సీ కాలనీలోని పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుక్రవారం యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెంట నగేష్ సహకారంతో తొలగించారు. ఆయనవెంట కాలనీ ప్రజలు ఎండీ .జహంగీర్, మేడి యాదమ్మ, మెంట ప్రమీల, మేడి వినయ్, మెంట నర్సింహ, బండ్ల శివ పాల్గొన్నారు.

30న సీపీఎం కార్యాలయం ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఈ నెల 30న సీపీఎం కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు ఆపార్టీ రాష్ట్రకమిటీ నాయకుడు కొండమడుగు నర్సింహ తెలిపారు. శుక్రవారం పిలాయిపల్లి గ్రామంలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు అంజిరెడ్డి కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, అందెల జ్యోతి, గూడూరు బుచ్చిరెడ్డి, జంగయ్య, లాలయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రావీటి రమేష్ సతీమణి గాయత్రి గురువారం రాత్రి మృతి చెందింది. గాయత్రి మృతదేహాన్ని శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి నివాళులర్పించారు. రమేష్‌ను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు పున్న రమేష్, మాజీసర్పంచ్ పున్న నరసింహ, మాజీఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు అయిటిపాముల పెద్దులు, మధు పాల్గొన్నారు.

విద్యార్థులు సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని వినతి

రాజాపేట : విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పంగ రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బూడిద శ్రవణ్, తుంగ శ్రవణ్, గుండె రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

సభ్యత్వం ఇవ్వాలని..

మోత్కూరు : మగ్గం నేస్తూ అర్హత కలిగిన చేనేత కార్మికులందరికీ చేనేత సహకార సంఘాలలో సభ్యత్వాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆధ్వర్యంలో శుక్రవారం అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ ఏడీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు గుండు ఆనంద్, అంబదాస్, గుండు అరుణ్‌కుమార్, భిక్షపతి, గుండు సత్యనారాయణ, నగేష్, వడ్డేపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల తయారీపై అవగాహన

భువనగిరి : పట్టణంలోని స్టాన్‌ఫోర్డ్ బీఈడీ, మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాల తయారీపై శుక్రవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారి కొండూరు సత్తయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నిరంజన్‌రెడ్డి, ప్రిన్సిపల్ జహంగీర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని శ్రీ నాగేంద్రస్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణేశ్వర స్వామి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. వేడుకల్లో ఆలయచైర్మన్ తూడి మురళీధర్, మాజీసర్పంచ్ తూడి ఎడ్ల మహేందర్‌రెడ్డి, మాజీఎంపీటీసీ తాటిపాముల శేఖర్‌గౌడ్, ఎడ్ల నరేందర్‌రెడ్డి, తూడి సందీప్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను అడ్డుకోవాలి

చౌటుప్పల్ : బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులను అడ్డుకోవాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువుల హత్యలు, దాడులను నిరసిస్తూ శుక్రవారం పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్, మండల అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్, శ్రీధర్‌బాబు, ఆలె చిరంజీవి, బత్తుల జంగయ్య, వెంకటేశం, ఉబ్బు భిక్షపతి, కట్ట కృష్ణ, వెంకటేశం పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

యాదగిరిగుట్ట: పద్మశాలీ సంఘం పట్టణ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఝెల్రగుంట్ల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా ధీకొండ వెంకటేష్, కోశాధికారిగా మెరుగు మధుసూధన్, ఉపాధ్యాక్షులుగా మండల శ్రీనివాస్, ఝెల్రగుంట శేఖర్, సహాయ కార్యదర్శిగా ఎక్కలదేవి భాస్కర్, కుసుమ రాజు, కార్యవర్గ సభ్యులుగా గొర్ల జ్యోతి, వసంత, మెరుగు అనిల్ బాబు, భీమనపల్లి లక్ష్మీనారాయణ, వల్లకాటి సురేష్, మిరియాల కృష్ణలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కా వెంకటేశ్వర్లు, కత్తుల సుదర్శన్‌రావు, ధీకొండ జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి

వలిగొండ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని లోతుకుంటలోగల మోడల్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలో జరుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి అయ్యంగార్,రాదా, ప్రిన్సిపాల్లు రమేష్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.